# పట్టణాన్ని సందర్శించిన రాజీవ్ మిశ్రా

బద్వేలు, మే 25 (ప్రభాతవార్త):



బద్వేలు పట్టణాన్ని సోమవారం వెనుకవర్గాల ప్రత్యేక కమిషన్ తరపున గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో స్థానిక సంస్థల రిజర్వేషన్లపై అధ్యయనం చేసేందుకు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా సందర్శించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే అమలు విధానం, ప్రస్తుత స్థితిగతులు తదితర అంశాలపై చర్చించారు. అలాగే గాంధీనగర్‌లోని పలు గృహాలను ఆయన ప్రత్యక్షంగా సందర్శిం సర్వే నిర్వహణను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చంద్రమోహన్, కమిషనర్ నరసింహారెడ్డి, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ కడప వార్త
తెలుగు జాతీయ దినపత్రిక
మంగళవారం 26 మే 2026



# నాగారపమ్మ జాతర ఉత్సవాలు ఊరేగింపు..

సుండుపల్లె, మే 25, ప్రభాతవార్త:



మండలంలో ప్రసిద్ధి చెందిన నాగారపమ్మ జాతర ఉత్సవాలను జూన్ 6, 7, 8 తేదీల్లో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో జాతర ముందస్తు ప్రచార కార్యక్రమాలను పూజారులు ప్రారంభించారు. అమ్మవారి ఉత్సవమూర్తిని పల్లకిలో ఉంచి ఎద్దులబండిపై ప్రతిరోజూ ఒక గ్రామంలో ఇంటింటికీ ఊరేగింపుగా తీసుకెళ్తున్నారు. ఊరేగింపులో అమ్మవారు ఇళ్ల ముందుకు రాగానే మహిళలు, భక్తులు పసుపు, కుంకుమలు సమర్పించి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూజారులు భక్తులకు అమ్మవారి పసుపు, కుంకుమలు, నిమ్మకాయలను ప్రసాదంగా పంపిణీ చేశారు. గ్రామాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

### వాస్తవాధారిత వివరాలతో

# వినతులు సమర్పించాలి

### డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా పిలుపు





కడప, మే 25 ప్రభాతవార్త :

గ్రామీణ, పట్టణ ప్రాంత స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల అమలుకు సంబంధించి సమగ్ర అధ్యయనం చేస్తున్న "డెడికేటెడ్ కమిషన్"కు వాస్తవాధారిత సమాచారంతో కూడిన వినతులనే సమర్పించాలని ప్రజలు, కుల సంఘాలు, ప్రజాప్రతినిధులకు డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా IAS (రిటైర్డ్) సూచించారు. సోమవారం కడప కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ సి.మల్లికార్జునతో కలసి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన నిర్వహించిన "గ్రామీణ పట్టణ ప్రాంత స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల ఆమలు"పై అధ్యయనం మరియు వినతుల స్వీకరణ" కార్యక్రమంలో డెడికేటెడ్ కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా పాల్గొని ప్రసంగించి.. అనంతరం విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా రాజీవ్ రంజన్ మిశ్రా IAS (రిటైర్డ్) మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ.ఎం.ఎస్. నెం.03, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ద్వారా గౌరవ సుప్రీంకోర్టు వివిధ తీర్పుల మేరకు ట్రిపుల్ టెస్ట్ నిబంధనలను అమలు చేయడానికి ఈ డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ల శాతం నిర్ణయించేందుకు రాజ్యాంగబద్ధంగా, శాస్త్రీయంగా,అనుభవాధారితంగా అధ్యయనం చేయడం కమిషన్ ప్రధాన ఉద్దేశమని వివరించారు. బీసీల సామాజిక, ఆర్థిక, రాజకీయ వెనుకబడిన స్థితిగతులు ఏ మేరకు ఉన్నాయో క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి, వాటి ప్రభావాన్ని అంచనా వేయడం జరుగుతుందని చెప్పారు. ప్రజల నుంచి వచ్చే వినతులు, మెమోరాండములు కమిషన్‌కు ఎంతో ఉపయోగపడతాయని, అందులో పేర్కొనే ప్రతి అంశం వాస్తవాధారితంగా ఉండాలని స్పష్టం చేశారు. వినతిపత్రాలతో పాటు సంబంధిత పత్రాలు, ఆధారాలు, గణాంకాలు, నివేదికలు, ధృవీకరణ పత్రాలు కూడా సమర్పించాలని సూచించారు. తమ వద్ద లేని పత్రాలు ఎవరి నుంచి పొందవచ్చో వారి వివరాలను కూడా తెలియజేయాలని కోరారు. కమిషన్ పరిశీలనలో పారదర్శకత, నిష్పాక్షికతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించేందుకు రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా సమగ్ర నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని రాజీవ్ రంజన్ మిశ్రా తెలిపారు.ఈ ప్రక్రియ లో ప్రజల భాగస్వామ్యం కీలకమని,బీసీల స్థితిగతులపై అవగాహన ఉన్న ప్రతి ఒక్కరూ తమ అభిప్రాయాలను తెలియజేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ డాక్టర్. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాల ప్రకారం జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తోందన్నారు. కమిషన్ నిర్వహిస్తున్న అధ్యయనం బీసీ వర్గాల భవిష్యత్తు ప్రాతినిధ్యానికి కీలకమైందని పేర్కొన్నారు. ప్రజలు సమర్పించే వినతులు సమగ్రంగా, స్పష్టంగా ఉండేలా అధికారులు మార్గనిర్దేశనం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈ ఓ సుబ్రమణ్యం, డిపిఓ వెంకట సుబ్బయ్య, సీపీఓ హాజరతయ్య, జిల్లా బిసి సంక్షేమ మరియు సాధికారిత అధికారి ఎస్.కృష్ణ, మున్సిపల్ కమిషనర్లు, కడప, అన్నమయ్య జిల్లాల సంబంధిత శాఖల అధికారులు,కుల సంఘాల ప్రతినిధులు,ప్రజా ప్రతినిధులు, పౌర సమాజ సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

### వర్చువల్ మహానాడును

# విజయవంతం చేయాలి

### తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు



నియోజకవర్గ సమావేశంలో మాట్లాడుతున్న జగన్ మోహన్ రాజు

రాజంపేట, మే 25 ప్రభాతవార్త

ఈనెల 27,28 తేదీలలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న వర్చువల్ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పిలుపునిచ్చారు.సోమవారం స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయం నియోజకవర్గ పరిశీలకులు భీమినేని చిట్టిబాబుతో కలిసి పార్టీ నాయకులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.వర్చువల్ మహానాడు కార్యక్రమ నిర్వహణపై నాయకులకు చమర్తి దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ప్రతాప్ రాజు, డాక్టర్ సుధాకర్ డిఆర్ఎల్ మనీ, సుబ్రహ్మణ్యం, చంద్రమోళి, మేడికొండ రవికుమార్, గుల్జార్ భాష, షామీర్ భాష, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, భానుమూర్తి రాజు,తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ చేయటం చత్త రీత్యా నేరం




సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

బద్వేలు అర్బన్, మే 25, ప్రభాతవార్త

పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో సోమవారం ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సబ్ డిస్ట్రిక్ట్ మల్టీ మెంబర్స్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్డీవో హెచ్. చంద్రమోహన్, మైదుకూరు డిఎస్ పి జి. రాజేంద్ర ప్రసాద్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులు మరియు స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. లింగ నిర్ధారణకు పాల్పడుతున్న ఆస్పత్రులు లేదా స్కానింగ్ సెంటర్ల సమాచారం అందిస్తే పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి. మల్లేష్, సీడీపీవో శ్రీదేవి, డాక్టర్ శరత్ చంద్ర, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య, హెల్త్ సూపర్వైజర్ శివరాంరెడ్డి, వెంకటేశ్వర్లు, హెల్త్ అసిస్టెంట్ వి. జనార్ధన్ రావు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిషేధిత ప్లాస్టిక్ విక్రయాలపై మున్సిపల్ అధికారుల దాడులు

### లక్షల విలువ చేసే ప్లాస్టిక్ వస్తువుల స్వాధీనం

ప్రొద్దుటూరు, మే 25, ప్రభాతవార్త



నిషేధిత ప్లాస్టిక్ వినియోగం, విక్రయాలపై మున్సిపల్ అధికారులు కఠినంగా వ్యవహరిస్తూ స్థానిక కోనేటి కాల్వ వీధిలోని దుకాణాలలో సోమవారం దాడులు నిర్వహించి కొన్ని లక్షల విలువ చేసే ప్లాస్టిక్ వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. పట్టణంలో పర్యావరణానికి హానికరంగా మారుతున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా మునిసిపల్, సంబంధిత అధికారులు, పోలీసు శాఖ అధికారులు సంయుక్తంగా ప్రత్యేక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా కోనేటి కాల్వ వీధిలో ఉన్న పలు దుకాణాలను అధికారులు తనిఖీ చేశారు. కొంతమంది వ్యాపారులు నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను రహస్యంగా నిల్వ చేసి, విక్రయిస్తున్నట్లు సమాచారం మేరకు ఈ దాడులు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. తనిఖీల్లో ప్లాస్టిక్ పేపర్లు, కవర్లు, క్యారీ బ్యాగులు, గ్లాసులు, ఇతర సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను భారీగా స్వాధీనం చేసుకున్నారు. దాడుల సమయంలో కొన్ని దుకాణాల్లో పెద్ద మొత్తంలో అక్రమంగా నిల్వ చేసిన ప్లాస్టిక్ స్టాక్‌ను గుర్తించిన అధికారులు వాటిని వెంటనే సీజ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారం నిర్వహిస్తున్న వ్యాపారులపై కేసులు నమోదు చేసే ప్రక్రియను కూడా ప్రారంభించినట్లు సమాచారం. మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ చర్యల్లో అధికారులు వ్యాపారులకు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. పర్యావరణానికి తీవ్ర హాని కలిగించే నిషేధిత ప్లాస్టిక్ విక్రయాలు ఇకపై ఏ మాత్రం సహించబడవని, భవిష్యత్తులో కూడా ఇదే విధంగా తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు. అలాగే, నిబంధనలు ఉల్లంఘించి ప్లాస్టిక్ విక్రయాలు కొనసాగిస్తే సంబంధిత దుకాణాల లైసెన్సులు రద్దు చేయడంతో పాటు కఠిన శిక్షా చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ప్రజలు కూడా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పర్యావరణ రక్షణకు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

### ప్రభుత్వ పాఠశాలల్లో

# బడి పండగ కార్యక్రమం



ముద్దనూరు, మే 25, ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలల ఆధ్వర్యంలో సోమవారం బడి పండగ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వర్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ బాలుర పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు కేటాయించిన రోజులలో ఉపాధ్యాయులు గ్రామాలలో పర్యటించి బడి పండగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న ఉచిత సౌకర్యాలను ప్రజలకు వివరించి, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్యను అందిస్తున్నామని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. అదేవిధంగా, ఈ కార్యక్రమాల్లో ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, తల్లిదండ్రులతో సమన్వయం చేసుకుని గ్రామాల్లో పర్యటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో అలీ ఖాన్, ఎంపీడీఓ రాధాకృష్ణవేణి, ఏవో వెంకట కృష్ణారెడ్డి, ఏపీవో గంగయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓబులేసు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రైతుల ఆత్మహత్యలు బాధాకరం

### చంద్రబాబు ప్రభుత్వానికి ఇప్పటికైనా కనువిప్పు కలగాలి

### డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

వేంపల్లె మే 25 ప్రభాతవార్త

పులివెందుల మండలం, ఎర్రబల్లి కొత్తపల్లి గ్రామానికి చెందిన రైతు బాలకృష్ణ మూర్తి,మైలవరం మండలం తొర్రివేముల గ్రామానికి చెందిన రైతు ఆవుల చిన్న వెంకటరామిరెడ్డి ఆత్మహత్యలు చేసుకోవడం చాలా బాధాకరమని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. సోమవారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ పులివెందుల మండలం ఎర్రబల్లి కొత్తపల్లి గ్రామానికి చెందిన 42 సంవత్సరాల బాలకృష్ణమూర్తి అనే రైతు అరటి పంట వేసి నష్టపోయి అప్పుల బాధతో గడ్డి మందు త్రాగి శనివారం పొలంలోనే ఆత్మహత్య చేసుకున్నాడని, ఇది చాలా బాధాకరమని తులసి రెడ్డి అన్నారు. అదేవిధంగా మైలవరం మండలం తొర్రివేముల గ్రామానికి చెందిన ఆవుల చిన్న వెంకటరామిరెడ్డి అనే 52 సంవత్సరాలు రైతు అప్పుల బాధ కాలలేక ఆదివారం జమ్మలమడుగులో పురుగుమందు త్రాగి ఆత్మహత్య చేసుకున్నాడని తులసి రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఈ సంఘటనలతో నైనా చంద్రబాబు ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. రైతులు పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదని,పంట పండించడం ఒక ఎత్తు, మార్కెటింగ్ చేసుకోవడం మరో ఎత్తు అన్నట్లుగా వ్యవసాయం తయారైంది.పంట కొనేవారు లేరు, అడిగేవారు లేరు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు తెరవడం లేదు.గిట్టుబాటు ధర కల్పించడం లేదు. రోమ్ నగరం తగలబడి పోతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయిస్తూ కూర్చున్నట్లు కూటమి ప్రభుత్వం ఉలుకు పలుకు లేకుండా ఉంది. మొక్కజొన్న, జొన్న, ఉల్లి, టమోటో,బుడ్డ శనిగ, అరటి, చీనీ, మిర్చి, పొగాకు, పసుపు,మామిడి ఇలా ఏ పంటకు గిట్టుబాటుదారు లభించడం లేదు.వ్యవసాయం గిట్టుబాటుగాక రైతులు అప్పుల్లో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వ్యవసాయము దండుగ అనే వాతావరణం వచ్చింది. పంటల బీమా పథకం అమలు కావడం లేదు . సకాలంలో ఇన్పుట్ సబ్సిడీ అందడం లేదు. సున్నా వడ్డీ పథకానికి సున్నం పెట్టడం జరిగింది. పావలా వడ్డీ పథకానికి పాడె కట్టడం జరిగింది. డ్రిప్ ఇరిగేషన్ అంతంత మాత్రమే.మాటల్లో తప్ప చేతుల్లో ప్రభుత్వం రైతును ఆదుకోవడం లేదు.అటు ప్రకృతి వైపరీత్యాలు,ఇటు ప్రభుత్వ వైఫల్యాలతో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాసుకుంటూ రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వం కాలం వెలిబుచ్చుతూ ఉంది. రైతు లేనిదే రాజ్యం లేదు. రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఈడ్చని సేద్యం బాగుపడవు. ఇప్పటికైనా చంద్రబాబు ప్రభుత్వం వ్యవసాయ, పండ్ల తోటలు, సాగు నీటి, మార్కెటింగ్ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించి వ్యవసాయం గిట్టుబాటు అయ్యే విధంగా చూడాలని, రైతుల ఆత్మహత్యలు నివారించాలని, అప్పుల బారి నుండి రైతులను కాపాడాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. 2008లో కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల రుణమాఫీ ప్రకటించి రైతులను రుణ విముక్తులను చేయడం జరిగింది. అప్పటినుండి ఇప్పటివరకు తర్వాత ఏ ప్రభుత్వం కూడా రైతు రుణమాఫీ చేయలేదు.కనీసం ఇప్పుడైనా రైతు రుణమాఫీ పథకాన్ని ప్రకటించి రైతులను రుణ విముక్తులను చేయాలని తులసిరెడ్డి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ప్రసాద్ గౌడ్, మల్లెం విజయ్ భాస్కర్, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, బండారు వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.



# ఇసుక అక్రమ రవాణా అరికట్టాలంటూ వినతి

నందలూరు, మే 25 ప్రభాతవార్త :

మండలంలోని కుందా నెల్లూరు గ్రామపంచాయతీ పరిధిలోని కుమారునిపల్లి చెయ్యేరు ఇసుక క్వారీలో అక్రమ ఇసుక రవాణా జరుగుతోందని ఆరోపిస్తూ వైఎస్సార్సీపీ నాయకులు సోమవారం స్థానిక పోలీసులకు, తహసీల్దార్ శివలక్ష్మికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ సిద్ధవరం గోపిరెడ్డి మాట్లాడుతూ అనుమతులకు విరుద్ధంగా హిటాచీ యంత్రాలతో ఇసుకను తవ్వి టిప్పర్లకు అధిక లోడుతో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. అక్రమ ఇసుక తవ్వకాల కారణంగా భూగర్భ జలాలు తగ్గిపోతుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.గతంలో జిల్లా కలెక్టర్లు, మైన్స్ అధికారులు, సబ్ కలెక్టర్ తదితరులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా ఫలితం లేకపోయిందని పేర్కొన్నారు. ఇప్పటికైనా అక్రమ ఇసుక రవాణాను అరికట్టకపోతే వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు.కార్యక్రమంలో గొబ్బిళ్ల త్రినాథ్, అరిగెల సౌమిత్రి, గుండు మల్లికార్జున రెడ్డి, బయనబోయిన భాస్కర్ యాదవ్, ఆకేపాటి జగదీశ్వర్ రెడ్డి, అనుదీప్, గీతాల నరసింహారెడ్డి, దండు గోపి, విశ్వనాథ రెడ్డి, కళ్యాణ్ రెడ్డి, పెనుబాల నాగసుబ్బయ్య, కాకి చంద్ర, అక్కిరెడ్డి మోహన్ రెడ్డి, షేక్ షావల్లి, అజీజ్, దాదిరెడ్డి నర్సారెడ్డి, మహబూబ్ బాషా, ఎముక దుర్గయ్య, బూసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మంచా మురహరి, విజయుడు, వెంకటయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



### జనాభా ప్రాతిపదికన

# బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి

### రాష్ట్ర వాల్మీకి బోయ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు విజ్ఞప్తి

ప్రొద్దుటూరు మే 25 ప్రభాతవార్త



ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన ద్వారా జనాభా ప్రాతిపదికన బీసీ కులాలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని స్థానిక సంస్థల ఎన్నికల బీసీ రిజర్వేషన్ ప్రత్యేక కమిషన్ కు రాష్ట్ర వాల్మీకి బోయ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్ ప్రత్యేక కమిషన్ కు చెందిన రిటైర్డ్ ఐఏఎస్ రాజీవ్ రంజన్ మిశ్రా కడపకు విచ్చేసిన సందర్భంగా ఆయన నేరుగా కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా చేపట్టిన కుల గణన ఆధారంగా బీసీలకు స్థానిక సంస్థలలో రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని తెలిపారు. గతంలో 35 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో 25 శాతానికి తగ్గించి బీసీలకు అన్యాయం చేశారని పేర్కొన్నారు. తిరిగి జనాభా ప్రాతిపదికన బీసీలకు రాజకీయ రిజర్వేషన్ పెంచి న్యాయం చేయాలని కోరారు. అలాగే టిడిపి పాలనలో బీసీలకు ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం రుణాలు మంజూరు చేసేదని తెలిపారు అలాగే ఉపాధిలో భాగంగా బీసీ కులాలకు పనిముట్లను సబ్సిడీ రూపంలో అందించేదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో వాటన్నిటిని రద్దు చేయడంతో బీసీలు అన్యాయానికి గురయ్యారని తెలిపారు తిరిగి వాటన్నిటిని పునరుద్ధరించి బీసీలు ఉపాధి మెరుగుపరచుకునేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# బీటెక్ రవి.. నువ్వెంత.. నీ బతుకెంత?

### ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఎదురుదాడులు

### నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలి

### ఎంపీ వైయస్ అవినాష్ హెచ్చరిక

పులివెందుల, మే 25, ప్రభాతవార్త :




మాట్లాడుతున్న ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

పులివెందులలో నిర్వహించిన వైఎస్సార్సీపీ బూత్ లెవల్ కార్యకర్తల సమావేశంలో కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. టీడీపీ నేత బీటెక్ రవిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ "నువ్వెంత.. నీ బతుకెం?.. నోరు జాగ్రత్తగా పెట్టుకుని మాట్లాడాలి" అంటూ హెచ్చరించారు.సోమవారం పులివెందుల పట్టణంలోని భాకరాపురం ఆడిటోరియం లో నియోజక వర్గ బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశ కార్యక్రమానికి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మున్సిపల్ వైకాపా ఇన్చార్జులు వైఎస్ మనోహర్ రెడ్డి, దుష్యంత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, వజ్ర భాస్కర్ రెడ్డి, జోనల్ ఇంచార్జ్ భరత్ రెడ్డి,కోడూరు అజయ్ కుమార్ కుమార్ రెడ్డి లు హాజరయ్యారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై పార్టీ శ్రేణులకు శిక్షణ ఇచ్చిన అనంతరం ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 4వ పేజీలో

### పారిశ్రామిక రంగానికి పెద్దపీట

# కడపలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీల నిర్మాణానికి త్వరలోనే డిమాండ్ సర్వే

### కడప నగర సమగ్ర అభివృద్ధి కూటమితోనే సాధ్యం : ప్రభుత్వ విప్ మరియు కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి







**కడప మే 25 ప్రభాతవార్త**

నియోజకవర్గంలో పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేయడానికి, యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఫ్లాటెడ్ ఫ్యాక్టరీల కాన్సెప్ట్‌ను తీసుకువచ్చిందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. సోమవారం విజయవాడ నుంచి వర్చువల్ విధానంలో ఎం ఎస్ ఎంఈ గ్రోత్ సమ్మిట్ 2026 లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయగా కడప నగరంలోని ఇండస్ట్రియల్ డెవెలప్మెంట్ పార్క్‌లో 2.07 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు కానున్న ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ (ఎఫ్ ఎఫ్‌సి) నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ ఫ్లాటెడ్ ఫ్యాక్టరీలు సాధారణ అపార్ట్ మెంట్‌ల వలె కాకుండా, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా అత్యాధునిక డిజైన్లతోరూపొందుతున్నాయని స్పష్టం చేశారు. ఒక స్క్వేర్ మీటర్‌కు దాదాపు ఐదు టన్నుల బరువును మోయగల సామర్థ్యంతో, భారీ ఎక్విప్‌మెంట్‌ను ఇన్‌స్టాల్ చేసుకుని ప్రొడక్షన్ చేయడానికి వీలుగా వీటిని డిజైన్ చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే, పై అంతస్తులకు ముడిసరుకును తరలించడానికి మరియు ఫినిష్డ్ ప్రొడక్ట్స్‌ను కిందికి తెచ్చేందుకు పారిశ్రామిక గ్రేడ్ లిఫ్ట్ సౌకర్యాలను కల్పిస్తున్నట్లు చెప్పారు.ప్రస్తుతం నిర్మిస్తున్న ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ లో సుమారుగా 25 యూనిట్లు అందుబాటులోకి రానున్నాయని కలెక్టర్ తెలిపారు. పారిశ్రామికవేత్తల అవసరాలకు అనుగుణంగా ఇంటర్నల్ పార్టిషన్స్ మార్చుకునే వీలుందని, ఎవరికి ఎంత స్థలం (500 Sft లేదా 1500 Sft) కావాలో తెలుసుకోవడానికి వీలుగా తక్షణమే డిమాండ్ సర్వే నిర్వహించాలని APIIC అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం రూ. 15 కోట్లతో 50,000 Sft విస్తీర్ణంలో ఫేజ్1 పనులు జరుగుతుండగా,ఇది పూర్తి కాగానే ఇదే ప్రాంగణంలో మరో రూ. 15 కోట్లతో ఫేజ్2 (మరో 50,000 Sft) నిర్మించడానికి తగిన స్థలం అందుబాటులో ఉందని కలెక్టర్ వివరించారు. దాదాపు 300 ఎకరాల్లో విస్తరించి ఉన్న కడప ఇండస్ట్రియల్ పార్కులో ప్రస్తుతం 165కు పైగా పరిశ్రమలు విజయవంతంగా నడుస్తున్నాయని, ఇవి ఏటా రూ. 250 నుండి రూ. 300 కోట్ల టర్నోవర్‌తో నగర ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. వీటి ద్వారా సుమారు 4,000 మందికి నేరుగా ఉపాధి లభిస్తోందని పేర్కొన్నారు. కడప నగరంలో ప్రైవేట్ వ్యక్తులకు 2,000 స్క్వేర్ మీటర్ల పైబడి భూమి ఉంటే, వారు సొంతంగా లేదా APIICతో జాయింట్ వెంచర్ ద్వారా ఫ్లాటెడ్ ఫ్యాక్టరీలను నిర్మించుకోవచ్చని తెలిపారు. వీటికి అవసరమైన రోడ్లు, విద్యుత్, నీటి సరఫరా వంటి మౌలిక వసతులను ప్రభుత్వం ప్రాధాన్యతపై కల్పిస్తుందని, గరిష్టంగా 60 శాతం వరకు సబ్సిడీ పొందే అవకాశం కూడా ఉందని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోనే మొట్టమొదటిసారిగా ఒక టైర్3 నగరంలో యువతను టార్గెట్‌గా చేసుకుని "స్టార్టప్ కడప"ను వచ్చే నెలలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ప్రారంభించబోతున్నామని కలెక్టర్ ప్రకటించారు. పారిశ్రామికవేత్తలకు పెట్టుబడి సాయం, బ్యాంకింగ్ రుణాలు మరియు ప్రభుత్వ అనుమతుల ప్రక్రియను డిజిటల్ విధానంలో వేగవంతం చేయడానికి జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. రాబోయే ఆరు నెలల్లో ఈ ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ భవన నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ విప్ మరియు కడప శాసన సభ్యురాలు రెడ్డప్పగారి మాధవి రెడ్డి మాట్లాడుతూ కడప నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. రాయలసీమను ఐటీ, పారిశ్రామిక రంగాలుగా తీర్చిదిద్ది, ఇక్కడి రైతుల బిడ్డలు సాఫ్ట్వేర్ ఉద్యోగాలు సాధించి ఆర్థికంగా స్థిరపడేలా చేసిన ఘనత నారా చంద్రబాబుదేనని ఆమె కొనియాడారు. ఇప్పుడు పూర్వోదయ పథకం ద్వారా రూ. 40,000 కోట్లతో రాయలసీమను ఇంటిగ్రేటెడ్ హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని తెలిపారు. అలాగే, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ చొరవతో కేవలం 30 నుండి 45 రోజుల్లోనే ప్రక్రియ పూర్తి చేసి, పొరుగు రాష్ట్రాల పోటీని తట్టుకుని అనంతపురం జిల్లా పుట్టపర్తి పరిధిలో ఫిఫ్త్ జనరేషన్ ఫైటర్ జెట్స్ పరిశ్రమకు భూమి పూజ చేయడం జరిగిందని, ఇది మన స్వదేశీ టెక్నాలజీతో రూపుదిద్దుకోనుందని ఆమె వెల్లడించారు. కడపలో సరికొత్త పారిశ్రామిక విప్లవానికి నాంది పలుకుతూ, చిన్న తరహా పరిశ్రమలు, వ్యాపారస్తుల (కార్పెంటర్స్, సోఫాలు, మంచాలు, గార్మెంట్స్ తదితర రంగాలు) కోసం ఈ ఎంఎస్ఎంఈ పార్కులో రెంట్ లేదా కొనుగోలు పద్ధతిలో 25 గదులతో కూడిన ప్లగ్ అండ్ ప్లే మోడల్ సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు వివరించారు. ఈ పారిశ్రామిక పార్కులో 50 శాతం ఆక్యుపెన్సీ పూర్తి కాగానే రెండవ వెంచర్ కూడా ప్రారంభిస్తామని కలెక్టర్ తెలిపినట్లు ఆమె పేర్కొన్నారు.

ఈ వెంచర్‌లో కామన్ ఫెసిలిటీ సెంటర్, ఫస్ట్ ఎయిడ్ సెంటర్, సైబర్ కేర్, ఏటీఎం, రా మెటీరియల్ స్టోరేజ్, విశాలమైన పార్కింగ్ మరియు సీసీ రోడ్ల వంటి అత్యాధునిక వసతులు కల్పించినట్లు చెప్పారు.దీనితో పాటు రాబోయే ఒకటి రెండు నెలల్లో యువత, ఐటీ నిపుణుల కోసం "స్టార్టప్ కడప"ను ప్రారంభించబోతున్నామని, దీని ద్వారా యువ పారిశ్రామికవేత్తలకు లోన్లు, మెంటార్షిప్ సేవలు అందుతాయని ఆమె ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డిఓ మురళి, ఏపిఐఐసి జెడ్ ఎం శ్రీనివాస మూర్తి, ఇండస్ట్రీస్ జిఎం చాంద్ బాష సంబంధిత అధికారులు, ప్రోత్సాహిక పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.

### గాలి వాన బీభత్సంతో కూలిన రేకుల షెడ్డు

**నష్టపోయిన రైతు బూసి సుబ్బారెడ్డి**



**సిద్ధవటం మే 25 ప్రభాతవార్త**

సిద్ధవటం మండలం వంతాటి పల్లి గ్రామంలో రాత్రి గాలి వాన ఉరుములు మెరుపులతో కురిసిన భారీ వర్షానికి పూర్తిగా దెబ్బతిన్న బూసి వెంకటసుబ్బారెడ్డి ఇంటిని సిద్ధవటం బిజెపి అధ్యక్షులు మంగేరి సుబ్రహ్మణ్యం మరియు బిజెపి సీనియర్ నాయకులు కాకర్ల భాస్కర్ రెడ్డి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు బూసి వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ రెండు నెలల క్రితమే రేకులతో ఇంటి పైకప్పు ఏర్పరచు కొన్నానని సుమారు 75000 ఖర్చు అయిందని, నిన్నటి రోజు గాలి వాన బీభత్సానికి ఇంటి పైకప్పు కూలిపోవడంతో పాటు, ఇంటిలో ఉపయోగించే ఎలక్ట్రిక్ పరికరాలు స్కూటర్ పూర్తిగా ధ్వంసం అయినాయి అని రైతు సుబ్బారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు దీనికి స్పందించిన బిజెపి నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థతో మాట్లాడి ఏపీ సీఎంఆర్ఎఫ్ క్రింద పకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన సంబంధిత రైతుకు నష్టపరిహారం వచ్చే విధంగా చూస్తామని బాధితునికి బిజెపి తరఫున అన్ని విధాల ఆదుకుంటామని బిజెపి నాయకులు తెలిపారు.

## టీడీపీ మహానాడుకు విరాళం



**సిద్ధవటం మే 25 ప్రభాతవార్త**

సిద్ధవటం మండలం టక్కోలి గ్రామానికి చెందిన వృద్ధురాలు అండ్లూరి వెంకటలక్ష్మమ్మ ఈ నెల 28 29లో నిర్వహించనున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమం విజయవంతంగా, ఘనంగా జరగాలని ఆకాంక్షిస్తూ రూ.1,116 విరాళంగా పార్లమెంట్ ఉపాధ్యక్షులు అండ్లూరి నాగమునిరెడ్డి, చిన్నపరెడ్డి సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆమె టీడీపీ పార్టీ మరెన్నో మహానాడులను విజయవంతంగా నిర్వహిస్తూ ప్రజాసేవలో ముందుండాలని, పార్టీ ఎల్లప్పుడూ అధికారంలో ఉండి ప్రజలకు సేవ చేయాలని ఆశీర్వదించారు. ఈ విరాళం అందజేసిన కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు రాజశేఖర్ యాదవ్ క్లస్టర్ ఇంచార్జ్ రాజా నాయుడు గంగా నందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### తహసీల్దార్ అందుబాటులో లేక ప్రజలు

# రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు

**ముద్దనూరు, మే 25, ప్రభాతవార్త:**

మండల తహసీల్దార్ అందుబాటులో లేకపోవడంతో సమస్యలు ఎదుర్కొంటున్నామని ప్రజలు, రైతులు ఆరోపించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం స్థానిక కార్యాలయానికి వచ్చిన ప్రతిసారి తహసీల్దార్ అందుబాటులో లేకపోవడంతో తిరిగి వెళ్లాల్సి వస్తోందని, దీంతో తమ సమస్యలు అలాగే పెండింగ్‌లో ఉంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తహసీల్దార్ ఎప్పుడు వస్తారని కార్యాలయ సిబ్బందిని ప్రశ్నిస్తే, ఇతర విధుల నిమిత్తం బయటకు వెళ్లారని చెబుతున్నారని రైతులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నప్పటికీ, ఆ సమావేశాలకు కూడా తహసీల్దార్ నామమాత్రంగా హాజరవుతున్నారని ఆరోపించారు. ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించకుండా కేవలం ఫోటోలకు మాత్రమే పరిమితమవుతున్నారని రైతులు విమర్శించారు. ఒక గ్రామానికి చెందిన రెవెన్యూ సమస్యపై స్థానిక ప్రజాప్రతినిధి, ఎంపీటీసీ సభ్యుడు పలుమార్లు కార్యాలయానికి వెళ్లినా తహసీల్దార్ అందుబాటులో లేరని పేర్కొన్నారు. గత మూడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలకు కూడా తహసీల్దార్ గైర్హాజరైనట్లు, పీజీఆర్ఎస్ పుస్తకంలో డిప్యూటీ తహసీల్దార్ ఎమ్మార్వో సూచనల మేరకు సంతకాలు చేస్తున్నట్లు వివరించారు. ప్రొద్దుటూరుకు చెందిన గురుదేవ్ రామిరెడ్డి తన భూమి సమస్య పరిష్కారం కోసం పలుమార్లు రెవెన్యూ కార్యాలయానికి వచ్చినప్పటికీ తహసీల్దార్ అందుబాటులో లేరని తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కూడా తహసీల్దార్ నామమాత్రంగా పాల్గొని మధ్యాహ్నం నుంచి వెళ్లిపోయారని ఎంపీటీసీ వెంకటసుబ్బయ్య, రైతు రామకృష్ణారెడ్డి తదితరులు పత్రిక విలేకరుల ఎదుట ఆరోపించారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి సమస్యలపై చర్యలు తీసుకుని తమ ఇబ్బందులను పరిష్కరించాలని రైతులు కోరారు. ఎమ్మార్వోపై ఇటీవల కూటమి కార్యకర్తలు మంత్రి లోకేష్ దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై ఎమ్మార్వోను వివరణ కోరగా, తనపై వస్తున్న ఆరోపణలు అసత్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజలు పాల్గొన్నారు.



### ప్రశాంతంగా బక్రీద్ పండగ జరుపుకోవాలి



**పెండ్లిమర్రి, మే 25, ప్రభాతవార్త:**

పెండ్లిమర్రి పీఎస్‌లో సోమవారం హిందువులు, ముస్లింలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ చల్లని దొర, తహసీల్దారు శోభన్‌బాబు, ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి, ఎస్సై తులసీ నాగప్రసాద్‌లు మాట్లాడుతూ హిందువులు, ముస్లింలు కలిసి ప్రశాంతంగా బక్రీద్ పండగను జరుపుకోవాలన్నారు. ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఎక్కడే కానీ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకున్నా కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. మహిళలు, చిన్నారుల పట్ల జాగ్రత్తలు వహించాలన్నారు. చిన్న చిన్న విషయాలకు గొడవలు పడి జైలు పాలు కావద్దని సూచించారు. ఎవరైనా గ్రామాల్లో గొడవలు సృష్టించే వారు ఉంటే తమ దృష్టికి తేవాలని రౌడీషీటర్లపై కూడా నిఘా ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో హిందువులు, ముస్లింలు, సభ్యులు పాల్గొన్నారు.

## అన్నీ తామై అంత్యక్రియలు

**ప్రొద్దుటూరు అర్బన్, మే 25, ప్రభాతవార్త**



స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు గుర్తుతెలియని వ్యక్తి మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది ఫోన్ ద్వారా మేఐహెల్ప్యూ ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్ ను సంప్రదించగా వారు స్పందించి సోమవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ ప్రెసిడెంట్ సుబాహన్,సెక్రటరీ నరేంద్రకుమార్,దస్తగిరి,రసూల్,గౌస్ పాల్గొని అంత్యక్రియలను పూర్తి చేశారు.చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు మాట్లాడుతూ సమాజంలో ఎవరూ లేని వారికి కూడా గౌరవప్రదమైన అంతిమ సంస్కారాలు జరగాలని ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమం చేపట్టామని వారు తెలిపారు. మేఐహెల్ప్యూ ఫౌండేషన్ నిరంతరం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతూ, అవసరంలో ఉన్న వారికి అండగా నిలుస్తుందని ఫౌండేషన్ సభ్యులు పేర్కొన్నారు. శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్ధులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే తమను సంప్రదించలన్నారు.

### వర్చువల్‌గా నిర్వహించే

# మహానాడును విజయవంతం చేయండి





**ప్రొద్దుటూరు మే 25 ప్రభాతవార్త**

ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలో 12 క్లస్టర్ల వారీగా వర్చువల్ గా నిర్వహించే తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం స్థానిక భారత్ ఫంక్షన్ హాల్ లో టిడిపి పట్టణ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ అధ్యక్షతన నిర్వహించిన తెలుగుదేశం పార్టీ బూతు, క్లస్టర్ లెవెల్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ సాధించిన విజయాలను రాష్ట్ర అభివృద్ధి కోసం తీసుకుంటున్న నిర్ణయాలను స్థానిక నియోజకవర్గ వారీగా జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించేందుకే ప్రతి సంవత్సరం తెలుగుదేశం పార్టీ జాతీయ శాఖ ఆధ్వర్యంలో మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం ఏదో ఒక జిల్లా కేంద్రాన్ని ఎంచుకుని మహానాడు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే అన్నారు కానీ ఈ సంవత్సరం ప్రస్తుత దేశ పరిస్థితుల కారణంగా ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు పొదుపును పాటించాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయంతో ఈనెల 27, 28 తేదీలలో వర్చువల్ గా మహానాడును నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నిత్యం ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజలిచ్చిన ఈ బాధ్యతను ప్రజాసేవకే అంకితం చేస్తానని పునరుద్ఘాటించారు. ముందుగా టిడిపి యువ నాయకుడు నంద్యాల కొండారెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలో 12 క్లస్టర్లుగా విభజించి మహానాడు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఒక్కొక్క క్లస్టర్ కు 7 లేక 8 వార్డులను కేటాయించమని రాజుపాలెం మండలం ప్రొద్దుటూరు మండల పరిధిలో మరో నాలుగు క్లస్టర్లుగా విభజించామని తెలిపారు. ఆయా క్లస్టర్ల వివరాలు వేదికలు ఇన్చార్జిల పేర్లను ఆయన సభ దృష్టికి తెచ్చారు. ప్రతి క్లస్టర్లో 400 మందికి పైగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తమ సభ్యత్వం కార్డును తీసుకొని హాజరు కావాల్సి ఉంటుందని అప్పుడే రాష్ట్ర శాఖకు మనం జరిపిన మహానాడు కార్యక్రమం విజయవంతమైనట్లు అవకాశం ఉందని పేర్కొన్నారు కావున ప్రతి ఒక్కరూ ప్లాస్టర్ వైజ్ గా పాల్గొని మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర షేక్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వి.ఎస్ ముక్తి ఆర్ రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్ అహ్మద్ టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వైఎస్ జేబీవుల్లా కొత్తపల్లి మాజీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు నల్లబోతుల నాగరాజు శ్రీనివాసాచారి టిడిపి నాయకులు కామిశెట్టి బాబు మరియు పెద్ద ఎత్తున క్లస్టర్ ఇంచార్జిలు బూతు ఇన్చార్జులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### బడిపిలుస్తోంది కార్యక్రమం విజయవంతం



**పెండ్లిమర్రి, మే 25, ప్రభాతవార్త:**

మండలంలోని నందిమండలంలో సోమవారం బడి పిలుస్తోంది కార్యక్రమం విజయవంతంగా జరిగింది. పిల్లలు, తల్లిదండ్రులతో కలిసి పురవీధుల్లో ర్యాలీని ఎంఈవోలు సుజాత, గంగాధర్ నాయక్‌లు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో పిల్లలు డ్రాపౌట్స్ గుర్తించి వారిని బడిలో చేర్పించేలా చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేరి ఉన్నత విద్యకు బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమాదేవి, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### అక్రమంగా మద్యం అమ్ముతున్న

# ఇద్దరు వ్యక్తులు అరెస్టు

**96 మద్యం బాటిళ్లు స్వాధీనం**

**రాజుపాలెం, మే 25, ప్రభాతవార్త.**

మండల పరిధిలోని కొర్రపాడు గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఎస్సై ప్రణయ్ కుమార్ రెడ్డి అరెస్టు చేసి వారి వద్ద నుండి 96మద్యం బాటిల్ లను స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా మద్యం అమ్ముతున్నారన్న సమాచారంతో ఎస్సై తన పోలీస్ సిబ్బందితో కొర్రపాడు గ్రామంలో సోమవారం దాడులు నిర్వహించి ఇద్దరు వ్యక్తుల పైన కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్టు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

### ఒక మోస్తారు వర్షం

**దువ్వూరు, మే 25, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన దువ్వూరులో ఆదివారం రాత్రి ఒక మోస్తారుగా వర్షం కురిసింది. మండల వ్యాప్తంగా 28.4మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు సంబంధిత అధికారులు తెలిపారు. దీంతో గత 3 నెలలుగా ఎండ వేడిమిని తట్టుకోలేక ప్రజలు అవస్థలు పడేవారు. రాత్రి పడిన వర్షంతో వాతావరణం చల్లబడింది. అలాగే కొద్ది మేర పంటలకు నష్టం వాటిల్లిన పడిన వర్షం ఎక్కువ ప్రయోజనం కలిగిందని చెప్పవచ్చును.

### మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

**బ్రహ్మంగారిమఠం మే 25 ప్రభాతవార్త**

శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాల నందు సోమవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు నిరుద్యోగుల నుండి విశేష స్పందన లభించినట్లు ప్రిన్సిపల్ ముండ్లపాటి చంద్రశేఖర్ స్కిల్ డెవలప్మెంట్ ప్లేస్మెంట్ ఆఫీసర్ పెంచలయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప నగరంలోని కొప్పర్తి ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఛానల్ పే కంపెనీ వారు ద్వారా కళాశాలలో జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని ఈ జాబ్ మేళాకు మండల వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు 109 మంది నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొనగా వారిలో 86 మంది అర్హత సాధించారని వారికి త్వరలోనే నియామక పత్రాలను అందజేసి ఉద్యోగాన్ని కల్పిస్తామని ఉద్యోగం పొందిన వారికి ఆకర్షణీయమైన జీతంతో పాటు ఉచిత భోజన, రవాణా, వసతి సౌకర్యం కల్పిస్తామని వారు తెలిపారు అంతేకాకుండా కళాశాల ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో ఇకమీదట ప్రతినెల ఈ ప్రాంతంలోని నిరుద్యోగ యువతీ యువకులను దృష్టిలో ఉంచుకొని జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు బాలసుబ్బయ్య కంపెనీ సిబ్బంది చంద్ర నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు.



# సమీకృత ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన శాస్త్రవేత్తలు

**మైదుకూరు, మే 25, ప్రభాతవార్త:**

కృషి విజ్ఞాన కేంద్రం డాక్టర్ వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం వనిపెంట శాస్త్రవేత్తలు కడప జిల్లా ముద్దనూరు మండలం పెనికలపాడు లోని మునగాల.ద్వారకానంద రెడ్డి మరియు మునకాల.రమణారెడ్డి కి చెందిన సమీకృత పకృతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్శనలో డాక్టర్ ఎస్.ఫిరోజ్ హుస్సేన్ శాస్త్రవేత్త (ఉద్యాన విభాగం) ఉద్యాన పంట లైనటువంటి మామిడి, జామ, సపోటా, బొప్పాయి, మునగ, దానిమ్మ, నిమ్మ, బత్తాయి మొ"వాటిలో పురుగు, తెగుళ్ల నివారణకు రసాయనిక పురుగు మందులు వాడకుండా పకృతి వ్యవసాయ విధానంలో తయారు చేసే మట్టి ద్రావణం, దశపర్ణి కషాయం, కానుగ, సీతాఫలం, వేప, ఆముదం గింజల ద్రావణం, పుల్లటి మజ్జిగ ద్రావణం, జీవామృతం మొ"వాటిని పంటలపై పిచికారి చేయాలని సూచించారు. అదేవిధంగా మామిడిలో అంటుకట్టు విధానం గురించి క్లుప్తంగా తెలియజేశారు. డాక్టర్ టి విజయనిర్మల శాస్త్రవేత్త (పశు వైద్య విభాగం) కోళ్లను, గొర్రెల యూనిట్లను పరిశీలించి కాలానుగొన్నంగా పాటించవలసిన నట్టల నివారణ మరియు టీకాల నియమావళి పాటించడం వలన వాటి మరణాల శాతం తగ్గించడం, కోడిగుడ్లను పొదిగించే విధానం గురించి వివరించారు. రైతు ఎం.వి ద్వారకానాథ రెడ్డి తను సమీకృత పకృతి వ్యవసాయ క్షేత్రంలో పండించేటువంటి ఉద్యాన పంటలు, వ్యవసాయ పంటలు (జొన్న, సజ్జ, కొర్ర, కందులు), గొర్రెలు, కోళ్ల పెంపకం, చేపల పెంపకం, పాటిస్తున్న మెళకువలు, వారి అనుభవాలను పంచుకున్నారు. అలాగే ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులైనటువంటి కషాయాలు, ద్రావణాలు, ఘన, ద్రవ జీవామృతం, మొ"వాటి తయారీ విధానాన్ని, వాటి ఉపయోగాలను, బయో రిసోర్స్ సెంటర్ ద్వారా చేపట్టే కార్యక్రమాలను వివరించారు.





**ENDOWMENTS DEPARTMENT**

**SRI RAMA SWAMY TEMPLE**

**Chiyyapadu (V), Chapadu (M), YSR Kadapa District.**

**e-Procurement Tender**

**NIT.NO.P/COE/902/2026-22,** **Dt:01.05.2026**

e-Tenders are invited through the e-Procurement portal for **Reconstrution of Temple (Balance Works).** Interested bidders may visit the official website **www.apeprocurement.gov.in** for detailed information, eligibility criteria, and submission guidelines. **- TRUSTEE**

# ప్రకృతి వ్యవసాయాన్ని గ్రామ స్థాయికి తీసుకెళ్లాలి

ప్రీ మాన్‌సూన్ డ్రై సోయింగ్‌పై విస్తృత అవగాహన కల్పించాలి.. జిల్లా స్థాయి డీబ్రీఫింగ్ సమావేశంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ విజయ్‌కుమార్..








**కడప, మే 25 ప్రభాతవార్త :**
కడప జిల్లాలో ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేయాలని రాష్ట్ర స్థాయి ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం కడప జిల్లా మహిళా జిల్లా సమాఖ్యలో నిర్వహించిన ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో జూమ్ వీసీ ద్వారా జిల్లా స్థాయి డీబ్రీఫింగ్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ప్రీ మాన్‌సూన్ డ్రై సోయింగ్ ప్రాధాన్యతపై సిబ్బందికి సమగ్రంగా అవగాహన కల్పించారు. ముఖ్యంగా "సీడ్ ఫెలటైజేషన్" విధానాన్ని ప్రతి రైతుకు చేరవేయాలని సూచించారు. రైతు సేవా కేంద్రాల్లో ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన వివరాలను రైతులకు తెలియజేసి, అక్కడి సిబ్బందితో కలిసి ఫీల్డ్ స్థాయిలో సీడ్ ఫెలటైజేషన్ చేసి విత్తనాలు వేసేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి గ్రామంలో పంటల పరిస్థితులను అధ్యయనం చేసి, ఆ ప్రాంత పరిస్థితులకు అనుగుణంగా ప్రీ మాన్‌సూన్ డ్రై సోయింగ్ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. వరి సాగు ఉన్న ప్రాంతాల్లో రైతులతో చర్చించి, వరితో పాటు ఇతర పంటలను కూడా ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసేలా ప్రోత్సహించాలని అన్నారు. ఏడాది పొడవునా పంటలు సాగు అయ్యే విధంగా రైతులను ప్రోత్సహించి, మంచి దిగుబడులు మరియు నాణ్యమైన ఉత్పత్తులు సాధించేలా మార్గనిర్దేశనం చేయాలని పేర్కొన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి సుబ్రమణ్యం రావు మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతి క్యాడర్ గ్రామ స్థాయిలో రైతులతో సమావేశాలు నిర్వహించి ప్రకృతి వ్యవసాయ పద్ధతులను విస్తృతంగా చర్చించాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులు, ఎలినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులకు తగిన పంటల ఎంపికపై సలహాలు ఇవ్వాలని తెలిపారు. వివిధ ప్రకృతి వ్యవసాయ మోడళ్లను రైతులతో అమలు చేయించి, ఈ ఏడాది లక్ష్యాలను సాధించేందుకు ప్రతి క్యాడర్ కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎస్‌వీ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ, జిల్లాలో అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాల పురోగతిని వివరించారు. భవిష్యత్ కార్యాచరణపై సిబ్బందికి దిశా నిర్దేశం చేస్తూ, అన్ని కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వసంత కుమారి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పండుగను జరుపుకోవాలి




**దువ్వూరు, మే 25, ప్రభాతవార్త:**
మండల ప్రజలు వచ్చే పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ ధనుంజయుడు అన్నారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 28వ తేదీన జరిగే బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఈద్గాల వద్ద ప్రార్థనల కొరకు ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేశామని అందరూ ప్రశాంతంగా జరుపుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం గ్రామ పెద్దలు, ఏఎస్ఐ భూషణం తదితరులు పాల్గొన్నారు.

## సీఐ,ఎస్సై ఆధ్వర్యంలో మడితాటమ్మ జాతర



**సుండుపల్లె, మే 25, ప్రభాతవార్త:**
మండలంలోని మడితాడు గ్రామంలో మడితాతమ్మ జాతర సందర్భంగా 100 మంది పోలీస్ లుతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీఐ మస్తాన్, ఎస్సై ఎస్కేయం హుస్సేన్ లు తెలిపారు. ఇప్పటికే శాంతి సమావేశాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. కలిసికట్టుగా ప్రతి ఒక్కరు పండుగలు జాతరలు నిర్వహించుకోవాలని ఆదేశించామన్నారు అన్నిచోట్ల పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.. ఐకమత్యంతో తిరుణాల మహోత్సవాన్ని నిర్వహించుకోవాలని బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు వారు తెలియజేసారు.

# గాయపడిన వ్యక్తి, మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ

బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా

చిన్నరంగాపురం, వెంకటాపురంలో పరామర్శలు





**పులివెందుల మే 25 , ప్రభాతవార్త :**
పులివెందుల మున్సిపల్ పరిధిలోని పలువురిని ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి పరామర్శించారు. చిన్నరంగాపురం గ్రామానికి చెందిన యూసీఐఎల్ ఉద్యోగి బొగ్గుల సుగునాథ్ రెడ్డి ఇటీవల వేముల మండలం తుమ్మలపల్లె సమీపంలో గుర్తుతెలియని వ్యక్తుల దాడిలో గాయపడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం ఎంపీ అవినాష్ రెడ్డి ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడవద్దని, అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం వెంకటాపురం గ్రామానికి వెళ్లిన ఎంపీ, ఇటీవల తండ్రిని కోల్పోయిన వైసీపీ నాయకుడు రమణారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పార్కును పరిశీలించిన మఠాధిపతి

**బ్రహ్మంగారిమఠం మే 25 ప్రభాతవార్త**
జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి వారి మఠం మఠాధిపతులు శ్రీ వీరధర్మజ వేంకటాద్రి స్వాములవారు టీటీడీ లో ఉన్నటువంటి రూములను మరియు పరిసర ప్రాంతాలను మరియు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి పార్క్ మరియు పార్కులో ఉన్నటువంటి భవనాన్ని కూడా సందర్శించి ఈ పరిసర ప్రాంతాలన్నీ కూడా ఎప్పుడు పరిశుభ్రంగా ఉండేలా భక్తుల సౌకర్యార్థం భక్తులు సేద తీర్చుకునేయటానికి పార్కును ఆహ్లాదకరమైన మరియు ఆధ్యాత్మికం వాతావరణాన్ని పార్కులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి కి మఠాధిపతులు ఆదేశించారు. అలాగే మాడవీధులను కూడా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అలాగే ఈ మాడవీధులు పరిశుభ్రంగా ఉండేలా షాప్ యజమానులు కూడా సహకరించాలని తెలియజేశారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం మఠాధిపతి సోదరుడు శ్రీ దత్తాత్రేయ స్వామి వారి ఉన్నారు.



## గోవధ చేసినా హింసించిన తాటతీస్తా



**యర్రగుంట్ల మే 25 ప్రభాతవార్త :**
జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు యర్రగుంట్ల పట్టణంలోని ప్రకాష్ నగర్ లో సోమవారము సిఐ విశ్వనాథ్ రెడ్డి ఎస్ఐ నాగ మురళి సిబ్బందితో కలిసి బీఫ్ మాంసం విక్రయించే ప్రదేశాలను పరిశీలించారు బీఫ్ మాంసం విక్రయించే యజమానితో సీఐ విశ్వనాథరెడ్డి మాట్లాడుతూఎవరైనా గాని గోవాధ చేసిన గోవులను హింసించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అంతే కాకుండా గోవులని గోవద చేయాలని బలవంతం పెట్టిన వారిపై కూడా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతేకాకుండా గోవధ ఎక్కడ జరిగిన తమకు సమాచారం ఇవ్వవలసిందిగా తెలియజేశారు.

# 'డబుల్ చిన్'కు చెక్ పెట్టేద్దాం !

**అందం విషయంలో ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. కొన్ని చిన్న చిన్న సమస్యలు ముఖాకృతిని దెబ్బతీస్తుంటాయి. డబుల్ చిన్ కూడా అలాంటిదే! గడ్డం దగ్గర కొవ్వులు పేరుకుపోవడం వల్ల అదనపు లేయర్‌లా కనిపిస్తుంటుంది.** ఈ సమస్యతో నలుగురిలోకి వెళ్లడానికి ఇబ్బంది పడుతుంటారు కొందరమ్మాయిలు. అయితే కొన్ని ఇంటి చిట్కాలు పాటిస్తూ డబుల్ చిన్‌ను సులభంగా తగ్గించుకోవచ్చంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం రండి.
ఎందుకిలా?... డబుల్‌చిన్ రావడానికి ముఖ్యంగా 3 కారణాలున్నాయని చెబుతున్నారు నిపుణులు.



✦ అధిక బరువు-ఆకస్మాత్తుగా బరువు పెరగడం లేదా తగ్గడం వల్ల ఈ సమస్య వస్తుంది. బరువు పెరిగినప్పుడు గడ్డం దగ్గర కొవ్వులు పేరుకుపోవడం, తగ్గినప్పుడు అక్కడి చర్మం వదులుగా మారడమే ఇందుకు కారణం.

✦ వంశపారంపర్యంగా డబుల్ చిన్ రావడానికి జన్యుపరమైన కారణాలూ ఉన్నాయంటున్నారు నిపుణులు.

✦ వయసు పైబడడం-వయసు పెరుగుతున్న కొద్దీ ముఖ కండరాలు దృఢత్వాన్ని కోల్పోవడం, తద్వారా గడ్డం కింద కొవ్వు పేరుకుపోవడం, అక్కడి చర్మం వదులువడం వల్ల కూడా డబుల్ చిన్ వస్తుందట!

**ఇంటి చిట్కాలతో ఉపశమనం!..** బాగా నమలండి..!: డబుల్ చిన్ సమస్యతో బాధపడే వారు ఆహారాన్ని బాగా నమిలి మింగాలి. ఇలా చేయడం వల్ల ముఖ కండరాలకు వ్యాయామం అంది పటిష్టంగా తయారవుతాయి. దీనివల్ల అదనపు కొవ్వులు పేరుకుపోకుండా చక్కటి ముఖాకృతిని సొంతం చేసుకోవచ్చు. అలాగే మార్కెట్లో లభించే షుగర్ ఫ్రీ చూయింగ్ గమ్స్ నమలడం కూడా మంచిదే తద్వారా దవడల దగ్గర పేరుకున్న కొవ్వు సులభంగా కరుగుతుంది.

**తెల్లసొనతో..** రెండు గుడ్లలోని తెల్లసొన, ఒక టేబుల్‌స్పూన్ పాలు, కొద్దిగా తేనె-నిమ్మరసం.. ఇవన్నీ బాగా కలిపి ఈ మిశ్రాన్ని డబుల్ చిన్ ఉన్న చోట ప్యాక్‌లా అప్లై చేసుకోవాలి. అలా 30 నిమిషాలు ఆరనిచ్చి తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. తెల్లసొన చర్మాన్ని బిగుతుగా మారుస్తుంది. ఇలా తరచూ చేయడం వల్ల డబుల్ చిన్ క్రమంగా తగ్గుముఖం పడుతుంది. గుడ్డు వాసన నచ్చని వారు ఈ మిశ్రమంలో కొన్ని చుక్కల ఏదైనా ఎసెన్షియల్ ఆయిల్ కూడా కలుపుకోవచ్చు.

**గ్రీన్ టీ.....** గ్రీన్ టీ శరీరంలోని జీవక్రియలను వేగవంతం చేస్తుంది. చెడు కొవ్వును కరిగిస్తుంది. కాబట్టి కాఫీ, టీలకు బదులుగా గ్రీన్ టీని డైట్‌లో చేర్చుకుంటే డబుల్ చిన్‌ను క్రమంగా తగ్గించుకోవచ్చు.

**విటమిన్ 'ఇ'....** మనం రోజూ తీసుకునే ఆహారంలో విటమిన్ 'ఇ' ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. బ్రౌన్ రైస్, ఆకుకూరలు, పాల ఉత్పత్తులు, స్వీట్ కార్న్, యాపిల్, సోయా బీన్స్, పప్పు దినుసులు.. ఇలాంటి వాటిల్లో విటమిన్ 'ఇ' ఎక్కువగా లభిస్తుంది. కాబట్టి వీటిని తప్పకుండా ఆహారంలో చేర్చుకోవాలి.

**నీళ్లు ఎక్కువగా ...** రోజుకు కనీసం 8 నుంచి 10 గ్లాసుల నీళ్లు తాగడం వల్ల శరీరంలో ఉండే కొవ్వుతో



పాటు దావడ, గడ్డం కింద పేరుకున్న అనవసర కొవ్వులు కూడా కరిగిపోతాయి. అలాగే నీటి శాతం ఎక్కువగా ఉండే పండ్లు కూడా ఆహారంలో చేర్చుకోవాలి.

**ఈ వ్యాయామాలతో...** 1. ఎక్కువగా నవ్వడం, మాట్లాడటం వల్ల కూడా ముఖ కండరాలకు చక్కని వ్యాయామం అందుతుంది. తద్వారా డబుల్ చిన్‌నూ తగ్గించరకోవచ్చు.
2. మెడ గుండ్రంగా, నెమ్మదిగా కొద్ది సమయం పాటు తిప్పడం, పైకి-కిందకు కదిలించడం.. వంటి చిన్న చిన్న వ్యాయామాలు చేసినా ఫలితం ఉంటుంది. 3. అలాగే క్యాలరీలు, కొవ్వులు లేని ఆహార పదార్థాల్ని రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలి.

**ప్రసూతి అంటే అది స్త్రీల బాధ, పిల్లల సంరక్షణ తల్లి బాధ్యత అనుకునే రోజులు కావివి. మారిన పరిస్థితుల దృష్ట్యా డెలివరీ సమయానికి లేబర్ వార్డులో** ఉండటమే కాదు.. పసివాళ్ల సంరక్షణా తమదే అంటున్నారు నేటితరం నాన్నలు. అందుకే వారికీ ప్రసూతి సెలవుల్ని ఇవ్వడానికి ప్రపంచ వ్యాప్తంగా కొన్ని దేశాలు ముందుకు వచ్చాయి.
మనదేశంలో సెంట్రల్ సివిల్ సర్వీసెస్ రూల్స్-1972 40(సి) ప్రకారం బిడ్డ జన్మించిన లేదా దత్తత తీసుకున్న ఆరు నెలలలోపు 15 రోజుల పితృత్వ సెలవులు వినియోగించుకునేందుకు పురుషులు అర్హులు. సిక్కింలో మాత్రం ఒక నెల ఈ పెటర్నిటీ లీవ్స్‌ని మంజూరు చేస్తున్నారు. మైక్రోసాఫ్ట్ 6 వారాలు. టిసిఎస్ 15 రోజులు, విప్రో 8 వారాలు, జొమాటో 26 వారాలు, ఇన్ఫోసిస్ 5 రోజులూ ప్రసూతి సెలవుల్నిఇస్తున్నాయి. **2. ఇతర దేశాలల్లో ఎలా..**

✦. పెయిడ్ పేరెంట్ లీవ్‌ని ప్రపంచానికి పరిచయం చేసిన దేశం స్వీడన్. 1974 నుంచే ఈ చట్టం అమలులో ఉంది.కానీ 1995 నుంచి మాత్రమే తండ్రులు మూడు నెలలు సెలవు తీసుకోవడం తప్పనిసరి అయ్యింది. వీటినే 'డాడీ మంత్స్'గా పిలుస్తారు.

✦ ఫిన్లాండ్ తల్లిదండ్రులిద్దరికీ కలిపి పద్నాలుగు నెలల సెలవుని అందిస్తోంది. తల్లిదండ్రులిద్దరూ చెరో ఏడు నెలలు తమ బిడ్డలతో గడపొచ్చు.

✦ లిథువేనియాలో వందశాతం జీతంతో పెయిడ్ లీవ్‌ని ఏడాది పాటు తీసుకోవచ్చు. మరో రెండేళ్ల సెలవుల్ని పొడిగించుకోవచ్చు. అయితే, అప్పుడు వేతనం 70 శాతం చెల్లిస్తారు.

# లిచీతో ఎన్నో ప్రయోజనాలు

**రోడ్డు పక్క బండ్లపై ఎక్కడ చూసినా లిచీ పండ్లు ఎక్కువగా కనిపిస్తున్నాయి కదూ! ఎరుపు, తెలుపు మేళవింపుతో జెల్లీలా కనిపిస్తూ తెగ నోరూరిస్తాయి. మరి తింటున్నారా? ఎందుకంటే.. ఈపండ్లు మనకి బోలెడు ఆరోగ్య ప్రయోజనాలని అందిస్తాయి.**



❖ చినుకులు మొదలయ్యాయి. వాటితోపాటే బోలెడు ఇన్‌ఫెక్షన్లూ పలకరిస్తాయి. వాటి బారిన పడొద్దంటే రోగనిరోధకత పెంచుకోవాల్సిందే. లిచీలో విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది. ఇది ఇమ్యూనిటీని పెంచడంలో సాయపడుతుంది.

❖ బి విటమిన్లు, ఫ్లావనాయిడ్లు సమృద్ధిగా ఉంటాయి. రక్తకణాల ఉత్పత్తికి ఇవి సాయపడతాయి. అందుకే నెలసరి మొదలైన అమ్మాయిలకు వీటిని తప్పక ఇవ్వమంటారు. ఇంకా మాంగనీస్, మెగ్నీషియం, కాపర్, ఐరన్, ఫోలేట్ వంటి ఖనిజలవణాలకు ఇది మంచి వనరు. పైగా రుచీ బాగుంటుంది. అందుకే ప్రెగ్నెన్సీ సమయంలో తప్పక ఇవ్వాల్సిన పండ్లలో వీటినీ ఒకటిగా చెబుతారు.

❖ వీటిల్లోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మంలోని ఫ్రీరాడికల్స్‌తో పోరాడి, వృద్ధాప్య ఛాయలు త్వరగా దరిచేరకుండా కాపాడతాయి.

❖ విటమిన్-సి నల్లమచ్చలు, హైపర్ పిగ్మెంటేషన్‌ని తగ్గిస్తుంది. అందుకే స్కిన్‌కేర్ ఉత్పత్తుల్లోనూ దీనికి చోటిస్తారు. పైపూతల కంటే నేరుగా తీసుకోవడం మరింత మేలు కదా! అందుకే తరచూ ఆహారంలో చేర్చుకోండి. పైగా ఈ పండు బరువు తగ్గించడంలోనూ సాయపడుతుంది.

❖ ఇది మనసుకి చేసే మేలూ ఎంతో! దీని తీయనైన సువాసన అరోమా థెరపీలా పనిచేస్తుందట. విశ్రాంతి భావన కలిగించి, ఒత్తిడిని దూరం చేస్తుందట. అంటే వీటిని తినడం ద్వారా శరీరానికే కాదు.. మనసుకీ మేలు జరిగేలా చేయొచ్చన్న మాట. అయితే ఎంత నచ్చినా వీటినీ పరిమితం గానే తీసుకోవాలి. రోజుకి 7కి మించకుండా తినాలి.

# కిచెన్ కింగ్ మసాల

**ఫలానా మసాలాపొడి వల్ల కూరసూపర్‌గా ఉంది లాంటి ప్రకటనలు చూస్తుంటాం కదూ! అలాంటి వాటిల్లో 'కిచెన్ కింగ్ మసాలా' ఒకటి .** ఇది బయట కొనేకంటే ఇంట్లోనే చేసుకుంటే మరిత తాజాగా ఉంటుంది. ప్రిజర్వేటివ్స్ ఉండవు కనుక ఆరోగ్యానికీ మంచిది. తేలిగ్గా ఎలా చేయాలంటే.. మినపప్పు, పచ్చి శనగ పప్పు, షాహీ జీరా, ఆవాలు ఒక్కో చెంచా చొప్పున, మెంతులు పావు చెంచా,3 సోంపు 2 టేబుల్ స్పూన్లు ధనియాలు 3 టేబుల్ స్పూన్లు, ఒకటిన్నర చెంచా జీలకర్రలను సన్న సెగ మీద వేయించాలి. అవి గోధుమ రంగులోకి మారేసరికి మంచి వాసన వస్తుంది. అందులో అంగుళ చొప్పున దాల్చినచెక్క,శొంఠి, మూడు బిర్యానీ ఆకులు, 12 లవంగాలు, 8 యాలకులు, 2 నల్ల యాలకులు (బ్లాక్ కార్డమమ్), ఒక జాపత్రి, ఒక స్టార్ మొగ్గ, అర జాజికాయ, 7 ఎండు మిరప కాయలు, అర టేబుల్‌స్పూన్ గసగసాలు, 2 టేబుల్ స్పూన్ల చొప్పున మిరియాలు, మెంతి ఆకులు పొడి వేసి ఇంకాస్త వేయించాలి. మంచి సువాసన వస్తున్నప్పుడు దించేవాలి. అవి చల్లారాక..చెంచా చొప్పున పసుపు, ఉప్పు, ఆమ్‌చూర్ పొడి జతచేసి గ్రైండ్ చేయాలి. అంతే.. 'కిచెన్ కింగ్ మసాలా' సిద్ధం. దీనినన తడ లేని గాలి చొరబడని డ్బాలో భద్ర చేసుకుంటే టామాటో, బంగాళదుంప లాంటి కూరల దగ్గర నుంచి బిర్యానీ వరకూ ఎందులో వేసినా వారెవా అనిపిస్తుంది.



# పిసిఓఎస్ తగ్గాలంటే..

పొట్ట కండరాలు బలపడటానికీ, వెన్నెముక, పిసిఓఎస్ సమస్యలు తగ్గటానికీ, సిస్టులు, ఫైబ్రాయిడ్స్ కరగడానికీ ఉష్ట్రాసనం బాగా పనిచేస్తుంది. ఈ ఆసనం వేయడానికి ముందుగా రెండు కాళ్లను వెనకకు మడిచి కూర్చోవాలి. తరవాత నెమ్మదిగా మోకాళ్ల మీద లేచి కుడిచేత్తో కుడికాలి మడమని, ఎడమేత్తో ఎడమ కాలిమడమని వెనక్కి వాలుతూ ఫొటోలో చూపిన విధంగా పట్టుకోవచ్చు. మొదటిసారి ప్రయత్నించేవారు పాదాన్ని అందుకోలేక పోతే పాదాన్ని వేళ్లమీద ఆనించి మడమని పట్టుకోవాలి. ఈ ఆసనాన్ని పదిసెకన్లు చొప్పున




రోజుకి మూడుసార్లు చేయాలి. నెమ్మదిగా శ్వాస తీసుకుంటే యథాస్థితికి వచ్చి మోకాళ్లపై కూర్చోవాలి. ఈ ఆసనం చేశాక దీని అనుబంధ ఆసనం కూడా చేస్తే మరింత ఫలితం చేకూరుతుంది.
**శశాంకాసనం ...** ఉష్ట్రాసనం వేసిన తరవాత ఈ శకాంకాసనం చేస్తే శరీరానికి విశ్రాంతి లభిస్తుంది. అందుకే దీన్ని శాంతినిచ్చే ఆసనం అని కూడా అంటారు. ఈ ఆసనం వేయడం వల్ల ఛాతీ, పొట్ట, వెన్నెమక



కండరాలకి నూతన శక్తి లభించి హాయిగా ఉంటుంది. మంచి నిద్రపడుతుంది. కోపం అదుపులో ఉంటుంది. ఈ ఆసనం వేయడానికి ముందుగా వజ్రాసనంలో కూర్చోవాలి. నెమ్మదిగా రెండు చేతులనూ పైకి పెట్టి శ్వాస వదులుతూ మెల్లగా వంగి, చేతులను ముందుకు ఫొటోలో చూపిన విధంగా ఉంచాలి. ఈ క్రమంలో నుదుటిభాగం నేలను తాకేలా ఆనించాలి. మొదటిసారి ప్రయత్నించేవారు దిండుసాయంతో చేస్తే ఎటువంటి ఇబ్బంద ఉండదు.

# శాంతి సామరస్యంగా బక్రీద్ పండుగ జరుపుకోవాలి


శాంతి కమిటీ ప్రతినిధులతో చర్చిస్తున్న ఏఎస్పి మనోజ్

రాజంపేట, మే25 ప్రభాతవార్త

హిందూ ,ముస్లిం సోదరులు పరస్పర అవగాహనతో సామరస్యంగా శాంతి యుతంగా బక్రీద్ పండుగను జరుపుకునేందుకు సహకరించుకోవాలని రాజంపేట ఏఎస్పి మనోజ్ రామ్నాథ్ హెగ్డే సూచించారు. సోమవారంశాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా శాంతికమిటీ సమావేశం నిర్వహించారు. ఈ నెల 28న జరగనున్న బక్రీద్ పండుగను సంతోషాలతో జరుపుకోవాలని సూచించారు.ఈ సందర్బంగా రాజంపేట అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మనోజ్ రాంనాథ్ హెగ్డే మాట్లాడుతూ ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అలాగే సోషల్ మీడియా తదితర మాద్యమాల ద్వారా అసత్య సమాచారం వ్యాప్తి చేసేవారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ నేపథ్యంలో హిందూ సోదరుల విశ్వాసాలు, మనోభావాలతో ముడిపడి ఉన్న గోవును పవిత్రంగా భావించి పూజించడం హిందూ సోదరుల సంస్కృతిలో భాగం అన్నారు.ఆలాంటి గోవును హింసించినా, వధించేందుకు గోవులను కబేళాలకు అక్రమంగా రవాణా చేసినా, వధించేందుకు అమ్మినా, కొన్నా నేరమన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. అలాగే ఏ విధంగానైతే నెమలిని జాతీయపక్షిగా ప్రకటించారో అదే విధంగా గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని, దేశంలోని స్లాటర్ హౌస్ మూసివేయాలని కేంద్రప్రభుత్వానికి మనవి చేస్తూ సబ్ కలెక్టర్కి జమీయతుల్ ఉలమాఎహింద్, రాజంపేట శాఖ, పట్టణ మసీదుల కార్యవర్గాల తరపున వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మసీదుల కార్యవర్గ సభ్యులు జాహిద్ అలీ, అష్రఫ్ ఖాన్, ఎస్.కె కరీం, పీరూసాహెబ్, ఏజాజ్, జుల్ఫికర్, యాసీన్ అబూబకర్ మండెం, అధ్యక్షుడు, మస్జిద్ అబూహురైరహ్ కమిటీ, ఉస్మాన్ నగర్, ప్రధాన కార్యదర్శి జమీయతుల్ ఉలమాఎహింద్, తదితరులు పాల్గొన్నారు.

# బడి పండుగ కార్యక్రమం

సుండుపల్లె, మే 25, ప్రభాతవార్త :

మండలం పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రాచంవాండ్లపల్లి పరిధిలో ఉన్నటువంటి పల్లెల్లో మండల విద్యాశాఖ అధికారి రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో బడి పండుగ కార్యక్రమంలో భాగంగా ఐదు సంవత్సరాలు నిండి నపిల్లల తల్లిదండ్రులతోనూ, ప్రైవేట్ పాఠశాలలకు వెళుతున్న పిల్లల తల్లిదండ్రులతోనూ సంప్రదించి ప్రభుత్వం పాఠశాలలో ఎన్రోల్మెంట్ నమోదుకు డ్రైవ్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నరేంద్ర రాజు, సునంద, సిఆర్ఎంటి గంగయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ విజ య లక్ష్మి, అంగన్వాడీ సిబ్బంది నాగ సుబ్బులు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొనడం జరిగినది.



## అనంత పద్మనాభ స్వామి
# ఆలయ నిర్మాణానికి నిధులు ఇప్పించండి

**భా.జ.పా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్**



వేంపల్లె మే 25 ప్రభాతవార్త

వేంపల్లె పాపాగ్ని నదీ తీరాన ఎద్దుల కొండపై వెలసిన అనంత పద్మనాభ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి నిధులు ఇప్పించాలని భా.జ.పా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శశి భూషన్ రెడ్డి తో కలసి టిటిడి పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం హరిప్రసాద్ మాట్లాడుతూ ఎద్దులకొండపై దాదాపు 200సంవత్సరాలకు పూర్వం వెలసిన అనంత పద్మనాభ స్వామి ఆలయం భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారం గా వెలుగొందిన ఆలయం శిథిలావస్థకు చేరడంతో కొంతమంది భక్తులు వారి సొంత నిధులతో ఆలయాన్ని నిర్వహించే వారిని అన్నారు. ఏడుకొండలలో ఒకటిగా ఉన్న వృషభద్రి కొండపై ఉన్న ఈ ఆలయానికి నిధులు ఇప్పించాలని కోరినట్లు చెప్పారు. త్వరలోనే టీటీడీ ద్వారా నిధులు మంజూరు చేయిస్తానని భానుప్రకాష్ రెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్ ఎద్దుల ప్రసాద్, కంతూరి కుమార్, నామా చంద్రశేఖర్, లింగారెడ్డి శంకర్ రెడ్డి పెద్దిరెడ్డి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నిత్యపూజకోన హుండీ లెక్కింపు



సిద్ధవటం మే 24 ప్రభాతవార్త

లంకమల అభయారణ్యంలో వెలిసిన శ్రీ నిత్యపూజకోనలో సోమవారం హుండీ లెక్కింపు చేపట్టారు ఈ సందర్భంగా ఆలయ ఈవో కొండారెడ్డి మాట్లాడుతూ నిత్యపూజకోనలో భక్తులు స్వామివారికి సమర్పించిన హుండీ లెక్కింపు చేపట్టగా మార్చి 30 నుండి, మే నెల 24 వరకు 1,64,264 రూ ఆదాయం వచ్చిందని తెలిపారు ఆలయ అభివృద్ధి కొరకు నా వంతు కృషి చేస్తానని వన్య ప్రాణులను దృష్టిలో పెట్టుకొని భక్తులు ప్లాస్టిక్ వంటి పదార్థాలు స్వామివారి కొండకు తీసుకొని రావద్దని భక్తులకు సూచించారు వచ్చే కార్తీక మాసానికి ఆలయ చైర్మన్ రాజేంద్రప్రసాద్ సహకారంతో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాజేంద్రప్రసాద్ ప్రొద్దుటూరు దేవాలయ ఎండోమెంట్ ఈవో శ్రీధర్ ఈవో కొండారెడ్డి ఆలయ అర్చకులు సుబ్రమణ్యం శర్మ ఆలయ సిబ్బంది చంద్ర, భక్తులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్లో అందిన
# అర్జీలపై అధికారులు స్పందించండి

**జాయింట్ జిల్లా కలెక్టర్ డా.నిధి మీనా**






కడప, మే 25 ప్రభాతవార్త :

అర్జీదారుల వ్యయ ప్రయాసలను దృష్టిలో ఉంచుకుని పిజిఆర్ఎస్లో అందిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా.నిధి మీనా జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సభా భవన్ హాలులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి జేసీ డా. నిధి మీనాతో పాటు డీఆర్వో మల్లిఖార్జునుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పిజిఆర్ఎస్ వ్యవస్థ ద్వారా అర్జీదారులకు సంతృప్తి కరమైన, నాణ్యమైన వేగవంతమైన పరిష్కారాన్ని అందిస్తోందన్నారు. ప్రభుత్వ ఆశయానికి కట్టుబడి ప్రతి శాఖ జిల్లా అధికారితో పాటు ఆయా శాఖల మండల స్థాయి అధికారి వరకు ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ముఖ్యంగా ప్రజల వ్యయ ప్రయాసలను దృష్టిలో ఉంచుకుని క్షేత్ర స్థాయిలోనే ప్రజల సమస్యలను గుర్తించి స్థానికంగానే పరిష్కరించేలా జిల్లా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. అర్జీదారుల వినతులను మండల స్థాయిలోనే స్వీకరించిపరిష్కరించాలన్నారు. అలాగే వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయా శాఖల అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా వైద్య ఆరోగ్య శాఖ, ఐసిడిఎస్ శాఖలు ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక దృష్టి సారించాలని, పశువులకు తాగునీరు, పశుగ్రాసం కొరత లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. వేసవి తీవ్రతను అధిగమిస్తూ ఎక్కడా తాగునీటి కొరత లేకుండా పంచాయతీ, మున్సిపల్ శాఖల అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన ఫిర్యాదుల పట్ల పరిష్కార నివేదిక అందివ్వడంలో గ్రీవెన్స్ రిడ్రెసల్ అథారిటీ అధికారులు పొంతనలేని సమాధానాలు అర్జీదారులకు అందివ్వకూడదని, అర్జీదారుడు అందించే ఫిర్యాదుకు సరైన, సూటి సమాధానం ఇవ్వాలన్నారు. ఈ విషయంలో తహసీల్దార్లు, శాఖాధిపతులు ఎల్లపుడు పైస్థాయి అధికారులు, పిజిఆర్ఎస్ సిబ్బంది, ఫిర్యాదుదారులు సమాచారం అందిపుచ్చుకునేలా అందుబాటులో ఉండాలని, కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా చేసుకోవాలన్నారు.

## బక్రీద్ పండుగ సందర్భంగా
# పీస్ కమిటీ సమావేశం



ముద్దనూరు, మే 25, ప్రభాతవార్త:

బక్రీద్ వేడుకల సందర్భంగా పోలీస్ స్టేషన్లో ఆవరణలో సోమవారం సీఐ నగేష్ బాబు ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ బక్రీద్ పండుగను కుల, మత భేదాలు లేకుండా సోదరభావంతో, ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. పండుగ వేళ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. సామాజిక ఐక్యత, పరస్పర గౌరవంతో పండుగలు జరుపుకోవడం ద్వారా సమాజంలో శాంతి భద్రతలు మరింత బలపడతాయని ఆయన తెలిపారు. ఎలాంటి అనుమానాస్పద ఘటనలు కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మధుసూదన్ రెడ్డి, పీస్ కమిటీ సభ్యులు, మత పెద్దలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శివకుమార్

ఒంటిమిట్ట మే 25. (ప్రభాతవార్త)



మండల కేంద్రమైన ఒంటిమిట్ట గ్రామానికి చెందిన డాక్టర్ గాద. శివకుమార్ ను డాక్టర్ బీసీ రాయ్ గ్రామీణ వైద్యుల రాష్ట్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా సోమవారం మండల సీనియర్ తెలుగు దేశం పార్టీ నాయకుడు కొమర .వెంకట నరసయ్య డాక్టర్ శివకుమార్కు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. డాక్టర్ శివకుమార్ మండల స్థాయిలో తెలుగుదేశం పార్టీలో నాయకత్వం వహించి మండల ప్రజల మన్ననలు పొందారని ప్రజలతో వైద్య వృత్తిలో సంబంధాలు పెంచుకొని అత్యంత చేరువలో ఉన్న ఆయనకు గ్రామీణ వైద్యుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న హోదా లభించడంపై సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. వైద్య వృత్తిలో నూతన విషయాలను తెలుసుకుంటూ మండల ప్రజలకు ఆ ముఖ్యమైన విషయాలను తెలియజేస్తూ సన్నిహితంగా ఉంటున్నారన్నాడు. అదేవిధంగా సిద్ధవటం ,ఒంటిమిట్ట మండలాల్లోని గ్రామీణ వైద్యులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పెంచిన ఇంధనం ధరలు తగ్గించకపోతే
# ఉద్యమం చేపడతాం

**ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం**

ప్రొద్దుటూరు అర్బన్ మే 25 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం పెంచిన ఏందన్నా ధరలను వెంటనే తగ్గించకపోతే ఉద్యమాలు చేపడతామని ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం 10 రోజుల్లోనే పెట్రోల్, డీజిల్ ధరలను నాలుగు సార్లు పెంచుతూ రూ.7 నుండి రూ.8 వరకు భారాన్ని సామాన్య ప్రజలపై మోపడం అన్యాయమని అన్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న వేళ, ఇంధన ధరల పెంపు వల్ల రవాణా ఛార్జీలు, కూరగాయలు, ఆహార పదార్థాలు సహా అన్ని వస్తువుల ధరలు మరింత పెరిగే పరిస్థితి ఏర్పడిందన్నారు. మధ్యతరగతి, పేద ప్రజల జీవితం భారంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు పెరుగుతున్నాయని సాకు చూపిస్తూ దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిదర్శనమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పెంచిన ఇంధన ధరలను తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని, ప్రజలపై భారాలు మోపడం ఆపకపోతే ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

## ఆర్బీఐ, సహకార శాఖ
# నిబంధనల మేరకే టౌన్ బ్యాంక్ నిర్వహణ

**టౌన్ బ్యాంకు నిర్వహణపై అపోహలకు తావులేదు : అధ్యక్షులు బొగ్గుల సుబ్బారెడ్డి**



ప్రొద్దుటూరు, మే 25, ప్రభాతవార్త

ఆర్బీఐ, సహకార శాఖ నిబంధనల ను అనుసరించి గత శతాబ్దానికి పైగా ది ప్రొద్దుటూరు కో ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ ను దిగ్విజయంగా నిర్వహిస్తున్నట్లు బ్యాంక్ అధ్యక్షులు బొగ్గుల సుబ్బారెడ్డి స్పష్టం చేశారు. సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దాదాపు 140 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ సహకార బ్యాంక్ పూర్తిగా ఆర్బీఐ, సహకార శాఖ నిబంధనల ప్రకారమే పారదర్శకంగా నిర్వహణ కొనసాగిస్తోందని ఆయన స్పష్టం చేశారు. రాజకీయ ఆధిపత్య పోరులో భాగంగానే కొందరు ఉద్దేశపూర్వకంగా బ్యాంక్ ప్రతిష్టను దెబ్బతీసేలా ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. బ్యాంక్లో ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆడిట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. రుణాల మంజూరులో ఎలాంటి అవకతవకలకు తావులేదని, అన్ని నిబంధనలు, భద్రతా ప్రమాణాలు పరిశీలించిన తర్వాతే లోన్లు మంజూరు చేస్తున్నామని వివరించారు. ముఖ్యంగా ఇండివిజువల్ రూమ్ రిజిస్ట్రేషన్, లీగల్ ఒపీనియన్, ఆస్తుల వాల్యూషన్, పన్నుల చెల్లింపులు, సంబంధిత డాక్యుమెంట్ల పరిశీలన అనంతరం మాత్రమే రుణాలను ఆమోదిస్తున్నామని చెప్పారు. ఈఎంఐలు సకాలంలో చెల్లించని రుణగ్రహీతలపై నిబంధనల ప్రకారం అదనపు వడ్డీతో వసూళ్లు చేపడుతున్నామని వెల్లడించారు. బ్యాంక్ ఆర్థిక వ్యవహారాలు సక్రమంగా ఉన్నాయని, డిపాజిటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేవని ఆయన భరోసా ఇచ్చారు. ఎస్ఎస్ మాల్కు సంబంధించి రూముల యజమానుల పేరుతోనే రుణాలు మంజూరు చేశామని, తమతో పాటు ఇతర బ్యాంకులు కూడా రుణాలు ఇచ్చారని తెలిపారు. సంబంధించిన రూ.2.5 కోట్ల బకాయిలు పూర్తిగా చెల్లించబడినట్లు స్పష్టం చేసిన ఆయన, ఆ అంశాన్ని వక్రీకరించి ప్రచారం చేయడం బాధాకరమన్నారు. టౌన్ బ్యాంక్పై నిరాధార ప్రచారాలు చేసి డిపాజిటర్లలో అయోమయం సృష్టించవద్దని అన్ని రాజకీయ పార్టీల నాయకులను ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజల విశ్వాసమే బ్యాంక్కు బలమని, శతాబ్ద కాలంగా సేవలందిస్తున్న సంస్థ ప్రతిష్టను కాపాడేందుకు అందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సీఈఓ నిరంజన్ రెడ్డి, డైరెక్టర్లు సురేంద్ర, గంగాధర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీటెక్ రవి.. నువ్వెంత.. నీ బతుకెంత ?


ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. అమరావతిలో నిర్మిస్తున్న భవనాల అద్దాల ఖర్చుతో రాష్ట్రంలోని అన్ని మెడికల్ కాలేజీలను పూర్తి చేయవచ్చని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే సమాధానం చెప్పకుండా ఎదురుదాడికి దిగుతున్నారని ఆరోపించారు.పెట్రోల్, డీజిల్ ధరల అంశాన్ని ప్రస్తావిస్తూ, గతంలో పన్నులు తగ్గిస్తే ధరలు తగ్గుతాయని చెప్పిన నాయకులు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను అమలు చేయడం లేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే సమాధానం ఇవ్వకుండా వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని విమర్శించారు.

"గొడ్డలి పార్టీ" వ్యాఖ్యలపై స్పందించిన అవినాష్ రెడ్డి, దస్తగిరిని నెత్తిన పెట్టుకుని తిరుగుతున్నది టీడీపీ కాదా అని ప్రశ్నించారు."గొడ్డలితో నరికి చంపానని చెప్పిన వ్యక్తిని ప్రోత్సహిస్తున్న వారు మమ్మల్ని ఎలా విమర్శిస్తారు" అంటూ మండిపడ్డారు. పులివెందులలో ఇసుక, బైరెటీస్ అక్రమాల పేరుతో అధికార పార్టీ నేతలు దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. బీటెక్ రవి గతంలో విజయసాయిరెడ్డి ఇంటికి ఎందుకు వెళ్లావు చెప్పాలన్నారు. 12 కోట్లు రూపాయలు ఇస్తే ఎమ్మెల్సీ పదవి అమ్ముకుంటా అన్నది వాస్తవం కాదా అన్నారు. అలాంటి ఎమ్మెల్సీ పదవిని ఆనాడే జగన్మోహన్ రెడ్డి తిరస్కరించడం జరిగిందన్నారు. అలాంటి నీచ సంతృదిలో నువ్వు ఉన్నావని అలాంటి నువ్వు మమ్మల్ని మాట్లాడే అంత స్థాయి నీకు లేదన్నారు. స్థానిక సమస్యలను పట్టించుకోకుండా కేవలం వైఎస్ జగన్ను విమర్శించడం ద్వారానే రాజకీయ మనుగడ సాధించాలని టీడీపీ నేతలు భావిస్తున్నారని అన్నారు. బీటెక్ రవి చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, "మా నాయకు డిపై నోటికొచ్చినట్లు మాట్లాడితే తగిన సమాధానం ఇస్తాం. నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలి" అని అవినాష్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్లు వరప్రసాద్, చిన్నప్ప, రసూల్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్, సాంబశివారెడ్డి, భయపరెడ్డి, అచ్చవెల్లి ఈశ్వర్ రెడ్డి ,జిల్లా అధికార ప్రతినిధి సర్వోత్తమ రెడ్డి వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


సమావేశానికి హాజరైన వైకాపా ప్రముఖ నేతలు

# ఫిర్యాదులను పరిష్కరించాలి

దువ్వూరు, మే 25, ప్రభాతవార్త:




ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి వచ్చే వివిధ రకాల సమస్యలను నిర్ణిత కాలంలో పరిష్కరించాలని మండల తహసిల్దార్ సంజీవరెడ్డి, ఎంపీడీవో సుబ్బారెడ్డిలు అన్నారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రైతులు, ప్రజలు, గ్రామస్థులు పలు వినతి పత్రాలను అందజేశారు. వీటిని సంబంధిత అధికారులకు అందజేస్తామన్నారు. ఇచ్చిన ఫిర్యాదులు సంబంధిత అధికారులు నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. ఏదో సాకులు చెప్పకుండా వాటిని పరిష్కరించే విధంగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈలు శివకుమార్, సుబ్రహ్మణ్యం, ఏపీఓ లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పందుల బెడద నుంచి కాపాడండి

పెండ్లిమర్రి, మే 25, ప్రభాతవార్త:

వెల్లటూరులోని ఎస్సీ కాలనీలో పందుల బెడద ఎక్కువగా ఉందని ఆ గ్రామ ప్రజలు పంచాయతీ కార్యదర్శికి విన్నవించారు. వెల్లటూరులోని ఎస్సీ కాలనీలో పందులు తీవ్రంగా తిరుగుగుతున్నాయని వాటి కారణంగా మా కాలనీలలో పిల్లలు విష జ్వరాల బారిన పడుతున్నారన్నారు. పందుల కాపరులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని వాపోయారు. ఇప్పటికైనా విచారించి పందుల కాపరులపైన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.



# పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలి

**విద్యాశాఖ అధికారి బ్రహ్మయ్య**



ఒంటిమిట్ట మే 25 ప్రభాతవార్త

ఒంటిమిట్ట మండలం కొండమాచపల్లి, అచ్చంపేట గ్రామాలలో ఉపాధ్యాయులు సోమవారం నిర్వహించిన బడి పండుగ కార్యక్రమంలో భాగంగా మండల విద్యాశాఖ అధికారి వల్లూరు .బ్రహ్మయ్య పాల్గొన్నారు. పాఠశాలల ఉపాధ్యాయులతో పర్యటించాడు. ఈ సందర్భంగా ఆయన ఆ గ్రామాల్లోని ప్రజలతో మాట్లాడుతూ ఐదు సంవత్సరములు నిండిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ప్రజలకు తెలియజేశారు. ప్రైవేటు పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న పిల్లల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో వస్తున్న ఫలితాల గురించి పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న చర్యల గురించి పూర్తిగా వివరించారు. మండలాల విద్యా వ్యవస్థను కాపాడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఎక్కువగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు సమరూప దుస్తులు, నోట్స్ లు ,టెక్స్ట్ బుక్కులు, బెల్టు, షూ, డిక్షనరీ మొదలగు వస్తువులతోపాటు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యవంతమైన ఆహారపథకాన్ని ప్రవేశ పెట్టడం జరుగుతుందని బడి పండుగ కార్యక్రమంలో తెలియజేశారు. కావున అత్యంత ముందస్తు ప్రమాణాలతో, అన్ని సౌకర్యాలు కలిగి ఉన్న ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను చేర్పించి ఉజ్వల భవిష్యత్తుకు పూల బాటలు వేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు తెలియజేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో ఆ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బడి పండుగతో
# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పునాది



వేంపల్లె మే 25 ప్రభాత వార్త

స్థానిక తలిశెట్టి సుబ్రహ్మణ్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన "బడి పండుగ" కార్యక్రమం ఘనంగా జరిగింది. పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది, డ్వాక్రా సంఘ సభ్యులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు సమాజ అభివృద్ధికి పునాది వంటివని అన్నారు. ప్రతి విద్యార్థి నాణ్యమైన విద్యను అందుకోవాలంటే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, వాటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని తెలిపారు. మండల విద్యాధికారి2 స్టాలిన్ ఐజాక్ మాట్లాడుతూ "బడి పండుగ" కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంపొందించడమే కాకుండా, ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం మరింత బలపడుతుందని అన్నారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, క్రీడలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

## ఈనెల 27 28 మహానాడుకు
# భారీ స్థాయిలో నిర్వహణ ఏర్పాట్లు

మైదుకూరు, మే 25, ప్రభాతవార్త:

మైదుకూరు పట్టణ వనిపెంట రోడ్డు నూతన శ్రీనివాస కళ్యాణ మండపం నందు మహానాడు కార్యక్రమానికి భారీ స్థాయిలో ఏర్పాటు చేయడానికి తెలుగుదేశం నాయకులు పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏ.పి రవీంద్ర, క్లస్టర్ ఇంచార్జి ఆకుల కృష్ణయ్య కళ్యాణ మండపాన్ని పరిశీలించారు. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ నెల 27, 28 తేదీలలో మైదుకూరులోని శ్రీనివాస కళ్యాణ మండపం (పోరుమామిళ్ల రోడ్) నందు మహానాడు కార్యక్రమం భారీ స్థాయిలో నిర్వహించబడనుంది.ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను మైదుకూరు పట్టణ అధ్యక్షులు దాసరి బాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర, క్లస్టర్ ఇన్చార్జ్ ఆకుల కృష్ణయ్య మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ఏర్పాట్లు చేపడుతున్నారు.

